# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
27 ఫిబ్రవరి 2026


# ఆదర్శ గ్రామంలో సర్పంచ్‌ల ఒరియెంటేషన్ శిక్షణ

## జిల్లా కలెక్టర్ సత్య శారదా హాజరు, బజ్జుతండ అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచన




**నల్లబెల్లి, ఫిబ్రవరి 26 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గంగాదేవిపల్లి ఆదర్శ గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు నిర్వహించిన ఒరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరై పంచాయతీ పరిపాలన, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, నిధుల వినియోగం, పారదర్శకత వంటి అంశాలపై సర్పంచ్‌లకు సమగ్ర అవగాహన కల్పించారు.గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలంటే ప్రణాళికాబద్ధమైన దృష్టికోణం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామం తన అవసరాలను స్వయంగా గుర్తించి, వాటికిఅనుగుణంగా గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జీవీపీ)రూపొందించుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితేనే స్థిరమైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.ఈ సందర్భంగా బజ్జుతండ సర్పంచ్ రవి చిన్న రాథోడ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలపై వివరించారు. తాగునీటి సౌకర్యం, అంతర్గ్రామ రహదారుల మెరుగుదల, పారిశుధ్యం, విద్యా సదుపాయాల విస్తరణ, కాలనీల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించాలని కోరారు.కలెక్టర్ స్పందిస్తూ, ముందుగా గ్రామానికి సంబంధించిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ప్రాధాన్యత క్రమంలో అవసరాలను చేర్చి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేస్తే వేగంగా అభివృద్ధిసాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రణాళిక అందిన అనంతరం గ్రామాన్ని సందర్శించే విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పలువురు అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గంగాదేవిపల్లి ఆదర్శ గ్రామంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమం గ్రామీణాభివృద్ధికి దిశానిర్దేశం చేసినట్లు పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

## లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, ఫిబ్రవరి 26 (నినాదం):**

మండల పరిధిలోని రామచంద్ర పురం గ్రామపంచాయతీ పరిధి సత్య నారాయణపురం గ్రామంలో గురువారం నాడు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పిస్తున్నామని అన్నారు.అనంతరం కొత్తగా నిర్మించిన ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యాలరావు, సర్పంచ్ భూరెడ్డి స్వాతి రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా




**పాలేరు ఫిబ్రవరి 26( నినాదం)**

ఖమ్మం జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా నేలకొండపల్లి మండలంలో గురువారం పర్యటించారు. మండలం లోని చెరువుమాధారం, రాజేశ్వరపురం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డుల ను పరిశీలించారు. తొలుత ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశమైయ్యారు. ఈసీఆర్ కార్యాక్రమాల పై సమీక్షించారు.అనంతరం చెరువు మాధారం పాఠశాలలో తరగతి గదిలోకి,వెళ్లి,విద్యార్థులతో,మాట్లాడారు. వారి ప్రగతి ని తెలుసుకునేందుకు టీచర్ గా మారారు. బోర్డు పై అక్షరాలను వ్రాసి. విద్యార్థులతో చదివించారు. పదాలు, వాక్యాలను చదివించారు. వారి తో పాటే నేల పై కూర్చొని విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల సమాధానాలకు మెచ్చుకుని వారికి చాక్లెట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఈసీఆర్ కార్యాక్రమాల అమలు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం ను పెంచాలని సూచించారు. ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్

**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 26 (నినాదం)**

మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాల్లోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్ పథకంలో భాగంగా ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్,హాస్టల్ వసతి, భోజనంతో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలకు గాను విద్యార్థికి 42 వేల చొప్పున,నాన్,రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్ తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలకు గాను ప్రతి విద్యార్థికి 28 వేల చొప్పున చెల్లించబడుతుందనీ తెలిపారు. దరఖాస్తు ఫారముల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము పెద్దపల్లి యందు సంప్రదించాలని,పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను మార్చి 25 లోగా కార్యాలయములో అందించాలని,ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.రవీందర్ ఆ ప్రకటనలో కోరారు.

# సొంతింటి కలలకు సాకారం

## పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



**నల్లబెల్లి, ఫిబ్రవరి 26 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం సొంతింటి కలలను నిజం చేయడం ప్రజాప్రభుత్వం ప్రధాన లక్ష్యమని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతోందని తెలిపారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మేడపల్లి గ్రామంలోని లక్షి తండా వాసి వంకుడోతు శ్రీనివాస్‌కు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వంగర వెంకన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నివాస సమస్యను శాశ్వతంగాపరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం వారికి ఊరటనిస్తోందని తెలిపారు. అర్హులైన వారు అవసరమైన పత్రాలతో గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.



# మెట్‌పల్లిలో అదనపు కోర్టు అవసరం

## హైకోర్టు న్యాయమూర్తి యార రేణుకను కలిసిన బార్ అసోసియేషన్

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 26 (నినాదం):**

మెట్‌పల్లి కోర్టులో పెండింగ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అదనపు కోర్టు మంజూరు చేయాలని మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం హైకోర్టు న్యాయమూర్తి యార రేణుకను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఒకే కోర్టులో కేసుల భారం అధికంగా ఉండటంతో ప్రజలకు న్యాయం ఆలస్యమవుతోందని, కేసుల వేగవంతమైన పరిష్కారం కోసం అదనపు కోర్టు అత్యవసరమని వారు వివరించారు. ఈ విషయాన్ని జిల్లా, పోర్ట్‌ఫోలియో జడ్జి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి తెలిపారు. అదనపు కోర్టుల ఏర్పాటుపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, మీ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని న్యాయమూర్తి హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాది అల్లూరి దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ మరమ్మతులు

## నీటి కష్టాల్లో ప్రజలు –ట్యాంకర్లతో ఉపశమనం

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 26 (నినాదం)**

మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా గత రెండు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో మెట్‌పల్లి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పట్టణంలోని 26వ వార్డులో తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు కష్టాలు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో 25వ వార్డు కౌన్సిలర్ అస్రా ఫర్హీన్ జావీద్ స్పందించి గురువారం మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి తిరిగి నీటి సరఫరా చేయించారు. వార్డు ప్రజలకు తాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మిషన్ భగీరథ మరమ్మతులు త్వరగా పూర్తి చేసి సాధారణ నీటి సరఫరా పునరుద్ధరించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# ఇంటర్ రెండవ సంవత్సర మొదటి పరీక్ష ప్రశాంతం

## ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

## ఇంటర్ రెండవ సం, తెలుగు, ఉర్దూ, హిందీ పరీక్షకు 98% మంది విద్యార్థులు హాజరు

**పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 26 (నినాదం)**

జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు, హిందీ,ఉర్దూ,భాష పరీక్షలు జరిగాయని,ఈ పరీక్షకు 4815 మంది హాజరు కావాల్సి ఉండగా, 4731మంది హాజరు కాగా,74 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,ఈ రోజు 98 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని,ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడీ భవన నిర్మాణంలో అవకతవకలు

## గ్రామస్తుల ఆందోళన నాణ్యతా ప్రమాణాలు పాటించలేదా? చిన్నారుల భద్రత ప్రమాదంలోనా?




**అశ్వాపురం, ఫిబ్రవరి 26 (నినాదం):**

మండలం పరిధిలోని చింతిర్యాల గ్రామపంచాయతీలో గల కట్టంవారిగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ నూతన భవన పనులపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.11 లక్షల వ్యయంతో మంజూరు చేసిన ఈ భవనం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది.గ్రామస్తుల వివరాల ప్రకారం, మొత్తం 9 పిల్లర్లలో కొన్ని పిల్లర్లు తక్కువ మందంతో నిర్మించబడినట్లు వారు చెబుతున్నారు. అదేవిధంగా, సరైన విధంగా వాటర్ క్యూయరింగ్ నిర్వహించకపోవడం వల్ల నిర్మాణ నాణ్యతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భవనం చుట్టూ నిర్మించిన సన్‌సైడ్లు బలహీనంగా కనిపిస్తున్నాయని, ఒక వైపు భాగం కూలిన ఘటన కూడా చోటుచేసుకున్నట్లు సమాచారం.ఈ అంశంపై గ్రామ ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నారు. చిన్నారుల భద్రత దృష్ట్యా నిర్మాణ పనులను సాంకేతిక నిపుణులతో సమగ్రంగా సర్వే చేయించి, నాణ్యతా ప్రమాణాలు పాటించబడ్డాయో లేదో పరిశీలించాలని వారు కోరుతున్నారు.భవనం నిర్మాణంలో ఏవైనా లోపాలు తేలితే, వాటిని సరిదిద్దించి పూర్తి నాణ్యతతో పనులు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రమాదవశాత్తు దెబ్బతిన్న నరాలకు ఆధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స

## మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు

## యశోద హాస్పిటల్ వైద్యులు ప్రకాష్




**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం):**

ప్రమాదవశత్తు దెబ్బతిన్న నరాలకు ఆధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నట్లు యశోద హాస్పిటల్ (హైటెక్ సిటీ)వైద్యులు పి. ప్రకాష్ వెల్లడించారు. గురువారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేతికి సరఫరా చేసే నరాలు దెబ్బ తినటం, ఈ బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీతో చేతి నరాలు దెబ్బతినటానికి రకరకాల కారణాలు ఉంటాయన్నారు . అందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల వలన గాయాలు కావడం చాలా సాధారణమన్నారు. ముఖ్యంగా ఈ నరాల గాయాలు యవ్వనంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్లలో ఈ గాయాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. ఇలా నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరియైన చికిత్స అవగాహన లేకపోవడం వలన వైద్యున్ని సంప్రదించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారన్నారు.సరియైన సమయంలో నరాలకి సంబంధించిన సర్జరీ చేయడంలో దానికి సంబంధించిన ఫలితాలు రావడంలో చాలా తేడా ఉంటుందన్నారు. ఇలాంటి నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరైన సమయంలో సరైన వైద్యున్ని సంప్రదించి తగిన వైద్య చికిత్స తీసుకోవలన్నారు.నరాల గాయాలు అయిన వ్యక్తుల చేతిలో కదలికలు ఉండకపోవడం,చేతిలో స్పర్శ లేకపోవడం దాని వలన చేయి చచ్చుబడినట్టుగా ఉండడం లేదా భుజము భాగం పని చేయకపోవడం , మోచేయి (ఎల్బో) మాత్రమే పని చేయకపోవడం , పూర్తిగా భుజం నుంచి చేతి వరకు పని చేయకపోవడం లాంటి రకరకాల ఇబ్బందులతో నరాల తీవ్రతని బట్టి లక్షణాలు ఉంటాయన్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు చేతి కదలికలు లేకపోవడం స్పర్శ లేకపోవడం చచ్చుబడి పోయినట్లుగా ఉండడం ఉన్నప్పుడు చాలామంది వైద్యున్ని సంప్రదించడం లో జాప్యం చేస్తూ ఫిజియోథెరపీ చేయకుండా సరియైన సమయంలో వైద్యం తీసుకోకపోవడం వలన తగినంత ఫలితాలు చూడలేకపోతుంటామన్నారు.చేతి నరాలు దెబ్బ తిన్నప్పుడు నరాల శస్త్ర చికిత్సలు చేసే వైద్యులని కలిసి నరాలకు సంబంధించి తగిన వైద్యం పొందితే సరైన సమయంలో తిరిగి చేతికి కదలికలు,స్పర్శ రావడంతో తన పనులు తను స్వతహాగా చేసుకునే స్థితికి తీసుకురావచ్చన్నారు.చికిత్సలో భాగంగా దెబ్బతిన్న నరాలకి ఆపరేషన్ ద్వారా నరాలని, తెగిన నరాలని జోడించడం కానీ లేదా తెగిన నరాలకి వేరే నరాలను జోడించడం, కండరాలను జోడించడం వల్ల టెండన్ ట్రాన్స్ఫర్ అనే సర్జరీ ద్వారా నరాల తీవ్రతను బట్టి ఏ సమయంలో దెబ్బతిన్న నరాల కాలపరిమితి పైన చెప్పబడిన సర్జరీలు చేస్తే తిరిగి నార్మల్ స్థితికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.. బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ కారణంగా చేతికి సరఫరా చేసే నరాల వీక్నెస్ నుంచి పూర్తిగా నార్మల్ స్థితికి రావడానికి తగిన సమయంలో తగిన వైద్యున్ని సంప్రదించి రికవరీ రావడానికి ఆస్కారం ఉంటుందన్నారు . ఇలాంటి బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అయినా వ్యక్తులు తగిన వైద్యున్ని సంప్రదించి బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్ కు తగిన వైద్యం తీసుకొవలన్నారు.ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి ప్రకాష్ (ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేకెల్ ప్లేసెస్ సర్జన్) యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ హైదరాబాద్ పాల్గొని పై పేర్కొన్న బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీపై అవగాహన కల్పించారు.

# పంచ కట్టు వేడుకల్లో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం



**అశ్వాపురం,ఫిబ్రవరి 26 (నినాదం)**

అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో పంచకట్టు వేడుక ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మూతి నాగరాజు – రమణి దంపతుల కుమారులు మను శ్రీ విష్ణు వర్ధన్ దొర, రిత్విక్ శ్రీ వర్ధన్ దొరల పంచకట్టు కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాలతో జరిగింది.ఈ వేడుకకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంప్రదాయ సంస్కృతులను కాపాడుతూ పిల్లలకు సాంప్రదాయ విలువలు నేర్పడం ప్రతి కుటుంబం బాధ్యత అని తెలిపారు. పిల్లలు విద్యలోను, నైతిక విలువల్లోను ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి భిక్షమయ్య, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, మాదినేని రాంబాబు, లంకమల్ల కొండలరావు, దారపు శ్రీను, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, బరాజు సంపత్, బచ్చు వెంకటరమణ, వేముల విజయ్, గొల్లపల్లి నరేష్, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నాయకుడి కుమారుడి రిసెప్షన్

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహా పలువురు ప్రముఖుల హాజరు

## గాంధీనగర్‌లో సందడిగా జరిగిన వేడుక



**నల్లబెల్లి, ఫిబ్రవరి 26 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుస ఆదిరెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమం గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు హాజరై నూతన దంపతులనుఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై వరుడు, వధువులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ బంధాలు, సామాజిక ఐక్యత గ్రామ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. యువత బాధ్యతాయుతంగా కుటుంబ విలువలను నిలబెట్టాలని సూచించారు.మాజీ పీఏసీఎస్ చైర్మన్ చెట్టు పెల్లి మురళీధర్, క్లస్టర్ ఇన్‌చార్జి గందే శ్రీనివాస్ గుప్తా, మామిళ్ల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.రిసెప్షన్ వేదికను ఆకర్షణీయంగా అలంకరించి, అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. గ్రామంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ వేడుక ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. నూతన దంపతుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని అతిథులు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి




**పాలేరు ఫిబ్రవరి 26 (నినాదం)**

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు సూచించారు. మండలం లోని కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్, గ్యాస్ స్టవ్ ను దాతలు అందించారు. ఈ మేరకు గురువారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాల బలోపేతం లో స్థానికులు భాగస్వామ్యం కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వం పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ముందుకు వచ్చిన దాతలు పంచాయతీ ఉప సర్పంచ్ నెల్లూరి మోహన్ రావు . ఏటుకూరి చిన్న పుల్లయ్య లను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, సర్పంచ్ సైదులు, ఉప సర్పంచ్ మోహన్రావు, మాజీ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు,పాఠశాల,ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఇటిక్యాల సురేష్కుమార్, నారాయణ, అంగన్వాడీ టీచర్ కుమారి, ఆయా భవాని, కార్యదర్శి కిశోర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
27 ఫిబ్రవరి
2026

# స్క్రాప్ గోదాంలో అగ్ని ప్రమాదం

**మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను**
**అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది**
**భయాందోళనలకు గురైన స్థానికులు**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం)** : జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సుభాష్ నగర్ గంపల బస్తీలో ఓ ప్లాస్టిక్ స్క్రాప్ గోదాంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ద్వారా అగ్ని ప్రమాదం సంభవించి మంటలు ఎగిసిపడ్డాయి. విషయాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలానికి మూడు ఫైర్ ఇంజన్లు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు వేగంగా వ్యాపించడంతో సమీపంలోని చిన్న పరిశ్రమల యజమానులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కాసేపట్లోనే మంటలు ఎగిసిపడటంతో ప్రాంతంలో దట్టమైన పొగ కమ్ముకుంది. సమాచారం అందుకున్న వెంటనే జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని 3 ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు 3 గంటల పాటు శ్రమించారు. జీడిమెట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని భద్రతా చర్యలు చేపట్టారు. ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందన్నది ఇంకా స్పష్టత రాలేదు. ప్రాథమిక సమాచారం



ప్రకారం ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

**ఇండస్ట్రియల్ సేఫ్టీపై స్థానికులు ఆందోళనలు.**

పరిశ్రమలు, స్క్రాప్ గోదాంలో గుంపులుగా ఉన్న ఈ ప్రాంతంలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? ఫైర్ సేఫ్టీ పరికరాలు సరిపడా ఉన్నాయా? అనే ప్రశ్నలు స్థానికుల్లో చర్చనీయాంశంగా మారాయి. జీడిమెట్ల, దూలపల్లి పారిశ్రామిక వాడలో సరియైన



ఫైర్ సేఫ్టీ లేకుండా అనేక పరిశ్రమలు నడుస్తున్నా సంబంధించిన అధికారుల పర్యవేక్షణ లోపించడమే అగ్ని ప్రమాదాలకు కారణం అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పరిశ్రమల నియంత్రణ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# సైన్స్ సాంకేతిక రంగాల్లో మన బాధ్యత" అనే అంశంపై అవగాహన



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 26 (నినాదం)** : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జన విజ్ఞాన వేదిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ గాయత్రి నగర్ లోని శ్రీ మేధా ఉన్నత పాఠశాలలో సైన్స్ సాంకేతిక రంగాల్లో మన బాధ్య అనే అంశంపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చల్ల లీలావతి, అనురాధ లు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలను పారదోలాలని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలను అలవరచుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ సీనియర్ నాయకురాలు మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ ఆలోచనల విస్తరణ ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి ఎందుకు? ఏమిటి? ఎలా? అనే ప్రశ్నలతో పరిశీలనాత్మక దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు శాస్త్రీయ ప్రయోగాలను ప్రదర్శించి, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను, మూఢనమ్మకాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, ప్రజల్లో శాస్త్రీయ చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, ఉపాధ్యాయురాలు వందన, జన విజ్ఞాన వేదిక సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# తమిళ గాంధీ నల్లకన్ను మరణం తీరనిలోటు

**సిపిఐ నాయకుల నివాళులు**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 26 (నినాదం):** ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, 101 సంవత్సరాలు జీవించిన తమిళ గాంధీ నల్ల కన్ను మరణించడం తమిళ ప్రజలకే కాకుండా దేశంలోని అట్టడుగు వర్గాల వారికి తీరనిలోటని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ సిపిఐ రాజేంద్ర నగర్ మండల ఆధ్వర్యంలో సిపిఐ రాజేంద్రనగర్ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సమావేశానికి మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి అధ్యక్షతన సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న తమిళనాడులో నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక అవమానాలకు గురై తన 17వ ఎటలో సిపిఐ సభ్యత్వాన్ని తీసుకొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని సుమారు 7 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి విడుదలై ప్రజల కోసమే నిత్యం పోరాటం చేశారని దానికి గుర్తింపుగా తమిళనాడులో ప్రజలు ఆయనను తమిళ గాంధీ గా పిలుచుకుంటారని అన్నారు. మండల కార్యదర్శి కన్నవారి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నల్ల కన్ను గారిని ఎంతో గౌరవించేవారు అని, ముఖ్యంగా కరుణానిధి నల్ల కన్నును తన కన్నుగా అభివర్ణించారని, స్టాలిన్ ముఖ్యమంత్రి అయ్యాక నల్ల కన్ను ఆశీర్వాదం తీసుకున్నారని ఇలా తమిళ



ప్రజలు మొత్తం నల్ల కన్ను ను ఒక గొప్ప నాయకుడిగా భావించే వారిని నేడు ఆయన అనారోగ్య కారణాలతో చనిపోవడం తమిళ ప్రజలకు, అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని లోటని అన్నారు. జీవించి ఉన్నప్పుడే కాకుండా మరణించాక కూడా ఆయన మృతదేహాన్ని వైద్య విద్యార్థుల శిక్షణ కోసం గవర్నమెంట్ మెడికల్ హాస్పిటల్ కి రాసి ఇచ్చారు మరణానంతరం కూడా ప్రజల కోసమే జీవిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి, సిపిఐ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు భారత జాతీయ మహిళా సమైక్య రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి కన్యగారి లక్ష్మి, ఏఐటీయూసీ కుక్కునూరు వాణి, సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి సత్యం, ఎర్రబోడు కార్యదర్శి పాండు కే ఎన్ చారి, మండల కౌన్సిల్ సభ్యులు సిపిఐ నాయకులు శ్రీను, శంకర్, రాజు, మహేంద్ర,యాదమ్మ , తదితరులు పాల్గొన్నారు

## రైతులకు నష్టపరిహారం అందించండి

**దెబ్బతిన్న మొక్కజొన్న పంటల పరిశీలన**
**ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వినతి**
**ఏఈ వో తో కలిసి పంటలను**
**పరిశీలించిన సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్**



**దుబ్బాక, ఫిబ్రవరి 26 నినాదం :** దెబ్బతిన్న పంటల వివరాలు నమోదు చేసి ప్రభుత్వం తరుపున రైతులకు తగిన నష్టపరిహారం ఇప్పించాలని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ కోరారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి మొక్కజొన్నతో పాటు ఆరుతడి పంటలు పూర్తిగా దెబ్బతినగా వాటిని గురువారం ఏఈ వో రేణుకతో కలిసి వన్నెల చంద్రా గౌడ్, గోనేపల్లి రాజిరెడ్డి, లక్కిడి తిరుపతి రెడ్డి, రామవరం భూలక్ష్మి బాల్ రెడ్డి, దుంబాల కళవతి, సైదుగారి నారాయణ లకు సంబంధించిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు గతంలో నష్టపరిహారం కింద పంటలు నమోదు చేసుకున్న ఆ పరిహారం అందలేదని లక్షల్లో నష్టం వాటిల్లిందని వాపోయారు. మహిళ రైతు గోనేపల్లి భవాని ( కౌలు రైతు )కంటతడి పెట్టి రెండేకరాల్లో మొక్కజొన్న వేసిన తమకు చేతికొచ్చిన సమయంలో పూర్తిఅకాల వర్షానికి దెబ్బతిన్నదని తమని ఆదుకోవాలని ఏఈవో ని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఏఈవో సానుకూలంగా స్పందిస్తూ నష్టపోయిన రైతుల పంట వివరాలను నమోదు చేసిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూస్తామని భరోసా కల్పించారు. వారి వెంట ఉప సర్పంచ్ వన్నెల విజయ్ కుమార్ గౌడ్, వార్డ్ మెంబర్ రామవరం రమేష్ రెడ్డి, రైతులు తీపిరెడ్డి రాజిరెడ్డి, రంగారెడ్డి,రాజి రెడ్డి తదితరులు ఉన్నారు.

# పసికందును కాలుతో తన్ని చంపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 26( నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా అగ్రకులాల రెడ్ల దాడు లోమరణించిన 2 నెలల బేబీ మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని బీసీ కులాల కులాల నాయకులు బత్తిని నరసింహ గౌడ్, కాసర్ల నాగరాజు ల ఆధ్వర్యంలో అనుటెక్స్ చౌరస్తా నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు బుధవారం రాత్రి 7 గంటలకు కొవ్వొత్తుల నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కులాల నాయకులు మాట్లాడుతూ రజక కుటుంబం మీద రెడ్డి అగ్రకులాలకు సంబంధించిన వారు మహిళలని చూడకుండా దేవాలయ ప్రవేశానికి అడ్డుకోవడంతో పాటు మహిళల మీద దాడి చేశారని అడ్డుకున్న యువకుడిని మూడు గంటల పాటు నిర్బంధించి చిత్ర హింసకు గురి చేశారన్నారు. దాడిలో రెండు నెలల పసి పాపను కాలుతో తన్ని చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోదారుణమైనటువంటి ఘటన జరిగితే పోలీసులు పెత్తందారులకు కొమ్ముకాస్తున్నారని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించకపోవడం జిల్లా డి.ఎస్.పి ఎస్పీ, కలెక్టర్ లు స్పందించకపోవడం అగ్రకుల ఆధిపత్యానికి నిదర్శనమన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి దుండగులకు కఠిన శిక్షలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని బాధ్యత రాయుతంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఎస్సీ కులాల నాయకులు బత్తిని నరసింహ గౌడ్, కాసార్ల నాగరాజు, కరుణం గోపి, టి.ఎన్ కృష్ణ గౌడ్ జీనుకుంట్ల రమేష్, జీ.డి బాలచందర్ గౌడ్, జీ.డి నవీన్ గౌడ్, పి.రామకృష్ణ, బక్క నాగరాజు, నర్సింగరావు, కె. సంపత్, గౌతం రాజు, పి. సత్యనారాయణ, ఎం. శ్రీనివాస్, నరహరి గౌడ్, వీరస్వామి, డి.రాజు, శ్రీనివాస్, దర్శనం, పాల్గొన్నారు.

# అనాథలను ఆదుకోవడంలోనే... ఆత్మసంతృప్తి

**మహానంది జాతీయ పురస్కార గ్రహీత భరత్ కుమార్**

**జవహర్ నగర్, ఫిబ్రవరి 26 (నినాదం):** అనాథలను ఆదుకోవడంలోనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేయడం అలవర్చుకోవాలని మహానంది జాతీయ పురస్కార గ్రహీత వకుళాభరణం భరత్ కుమార్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని ఆదర్శ ఓల్డేజ్ హోమ్ లో భరత్ కుమార్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకోని గురువారం నిత్యవసరాల సామగ్రి, అన్నదాన





కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ధర్మమార్గమే శాంతికి నిజస్వరూపమని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వ హించి, ఆశ్రమానికి రూ. 40వేల విలువచేసే వస్తువులను అందజేశారు. ఆదర్శ ఓల్డేజోంలో వృద్ధులతో కలిసి గడపడం ఆనందని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆదర్శ ఓల్డేజ్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపటి భవిష్యత్తు రథ సారథులు విద్యార్థులే..

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూంపల్లి-ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు.**



బక్కివెంకటయ్య తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్.

**దుబ్బాక ఫిబ్రవరి 26 నినాదం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూంపల్లి లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను నిర్వహించి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆహ్వానించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ..రేపటి భవిష్యత్తు రథ సారథులు విద్యార్థులే..విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చదువు చెప్పడం ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు అదృష్టకరంగా భావించాలి అని అన్నారు.విద్యార్థులందరూ మంచి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అలాగే తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు.. బి తన జీవితంలో పాఠశాల కళాశాలలో విద్యను అభ్యసించిన జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు.. ఎనిమిదవ తరగతి చదువుతున్న గుర్రాల సాయి తేజ జిల్లా స్థాయిలోని నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ సాధించగా అతనిని చైర్మన్ వెంకటయ్య శాల్వాతు సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన కొలన్ హన్మంత్ రెడ్డి







**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు వివాహాలు, భూమి పూజ, గృహ ప్రవేశాలు వంటి శుభకార్యాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కులను హనుమంత రెడ్డి హాజరై ఆశీస్సులు అందజేశారు. నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి అక్షింతలతో ఆశీస్సులు అందజేశారు.

# మౌనిక హంతకులను కఠినంగా శిక్షించాలి

**జగతగిరిగుట్ట లో కోవత్తుల ర్యాలీ.**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర లో చాకలి కుటుంబానికి చెందిన వారు గుడిలో కి వచ్చి ఇచ్చిన డబ్బులకు రసీదు అడిగితే మమ్మలనే అడుగుతారా అని చెప్పి దాడి చేసి 2 నెలల పాప మౌనిక మరణానికి కారణమయ్యారని,దానికి కారణమైన ముఖ్యమైన వారిని నేటి వరకు అరెస్ట్ చెయ్యకపోవడం దారుణమన్నారు. కుల దూరహంకారం తో రెచ్చిపోవడం అనాగరికమని,రేవంత్ రెడ్డి బీసీ బంధువు అని చెప్పి ప్రగల్భాలు పల్కడం తప్ప నిజాం కాదని దానిని నిరూపించుకోవాలంటే వెంటనే అరెస్ట్ చేసి జైలు కు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మౌనిక అంతకులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జగద్గిరిగుట్ట లో మౌనిక ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రజక సంఘం నాయకులు విట్టల్ నాయకత్వం వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సీనియర్ నాయకులు ఏసురత్నం,రజక సంఘం నాయకులు భాస్కర్,నాగరాజు, చంద్రమౌళి, సత్యనారాయణ,రాజు,శ్రీనివాస్ సతీష్ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్, రాములు,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు లు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు రెండో పీఆర్సీని అమలు చేయాలి

**ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ విడుదల చేయాలి**

**టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు రవి**

**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 26 (నినాదం) :** పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని సంఘాలతో చర్చించి సమంజసమైన ఫిట్మెంట్ తో 2023 జులై 1 నుండి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో చావ రవి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ల గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని తప్పుబట్టారు. 2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, డిఎ వాయిదాలను విడుదల చేయాలని కోరారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 కి అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి డిఈఒ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ తదితర పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయడం ద్వారా విద్యా శాఖలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల సిఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, గురుకులాల్లో ఉపాధ్యాయులపై బోధనేతర పనుల బారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలనే ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అయితే ఉద్యోగులు, పెన్షనర్లపై చందా భారాన్ని




తగ్గించాలని కోరారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలలు, కెజిబివి, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా తొలిదశలోనే ఇహెచ్ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.టెట్ మినహాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్హత మార్కులను తగ్గించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉ రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస్ చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, కోశాధికారి వడిత్య రాజు, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, ఎ చిన వెంకన్న, కొమర్రాజు సైదులు పాల్గొన్నారు

